www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 28 డిసెంబర్ 2023

5

తూర్పుగోదావరి

ఎంఎల్‌హెచ్‌పి, సిహెచ్‌ఒ పోస్టులకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకులు, జోన్-2 పరిధి లోని ఎంఎల్‌హెచ్‌పి, సిహెచ్‌ఒ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్టు జోన్-2 సంచాలకులు డాక్టర్ పి.పద్మ శశిధర్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను జోన్-2 పరిధిలోని అన్ని జిల్లా వెబ్ సైట్లలో నోటిఫికేషన్లో పెట్టినట్టు తెలిపారు. దరఖాస్తును తీసుకొని తత్సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో జోన్-2 ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకుల కార్యాలయంలో 28.12.2023 నుంచి 12.01.2024 సాయంత్రము ఐదు గంటలు లోపు అర్హత కలిగిన అభ్యర్థులు సమర్పించాలని సూచించారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ ప్రారంభం

- వివిధ జిల్లాల నుంచి కాకినాడకు తరలొచ్చిన ప్రతినిధులు
- అల్లూరి సీతారామరాజు నగర్, ధీరజ్ సభా ప్రాంగణంలో సభ నిర్వహణ
- అఖిల భారత నాయకులతో పాటూ పలువురు మాజీ ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల హాజరు
- ప్రారంభ సభ, కార్యదర్శి నివేదిక, గ్రూపు చర్చలతో మొదటి రోజు ముగింపు

జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

సాగర తీరాన్న ఉన్న కాకినాడ నగరం ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభకు వేదికైంది. అల్లూరిసీతారామరాజు నగర్, ధీరజ్ సభా ప్రాంగణంలో ఈ మహాసభ బుధవారం ఉత్తేజభరిత వాతావరణంలో ప్రారంభమైంది. సభా ప్రాంగణాన్ని నాయకులు ఫ్లెక్సీలు, సెల్ఫీ పాయింట్లతో అందంగా తీర్చిదిద్దారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధులు హాజరయ్యారు. తొలిరోజు జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన సభ జిల్లాల వారీ చర్చల నివేదికతో ముగిసింది. మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ప్రారంభోపన్యాసం చేయగా, ఎంఎల్‌సి ఐవి ఆహ్వాన సంఘం ఉపన్యాసం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

విద్యారంగ పరిరక్షణకు మరిన్ని పోరాటాలు

పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

విద్యారంగ పరిరక్షణకు ఎస్‌ఎఫ్‌ఐ భవిష్యత్‌లో మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్ అధ్యక్షతన జరిగిన 24వ రాష్ట్ర మహాసభలో ఆయన ప్రారంభ ఉపన్యాసమిచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలు బతికి ఉన్నాయంటే అది ఎస్‌ఎఫ్‌ఐ పోరటాల ఫలితమేనన్నారు. నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీలంగా పోరాడుతున్న సంఘం ఎస్‌ఎఫ్‌ఐ అన్నారు. చదువు అనేది వెనుకబాటు తనం, దోపిడీ, అజ్ఞానం, అన్యాయం నుంచి బయటకి తెచ్చేదిగా ఉండాలన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. నూతన విద్యా విధానం వల్ల జరుగుతున్న నష్టాలను ఆయన వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల స్కూళ్ల మూతబడ్డాయన్నారు. ఖాళీ టీచర్ పోస్టులు భర్తీ కావడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను అమలు చేస్తుండడం బాధాకరమన్నారు. నానాటికీ విద్యా ప్రమాణాలు దిగజారుతున్నా ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎపిలో నాణ్యమైన చదువులు కరువయ్యాయన్నారు. అనంతరం ఎంఎల్‌సి ఐవి ఆహ్వాన సంఘం ఉపన్యాసం చేశారు.

ఎస్‌ఎఫ్‌ఐ పతాకం ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) 24వ రాష్ట్ర మహాసభ కాకినాడలోని అల్లూరి సీతారామరాజు నగర్, ధీరజ్ సభ ప్రాంగణంలో ఉత్సాహపూర్తమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ ఎస్‌ఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ ఆలిండియా అధ్యక్షుడు విపి.సాను అమరవీరుల స్తూపానికి, అల్లూరి సీతారామరాజు, ధీరజ్ రాజేంద్రన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆలిండియా ఉపాధ్యక్షులు ఆదర్శ సాజి, పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు, పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం, తదితరులు నివాళులర్పించారు. మహాసభ ప్రాంగణం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఉద్యమ గీతాలు ఆలపించారు. 'వీరులారా వందనం.. విద్యార్థి అమరులారా వందనం మీ పాదాలకు'... అంటూ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు గీతాలు ఆలపించారు.

అమరవీరులకు నివాళి

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ అధ్యక్షతన బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి చిత్రపటానికి మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్వాతంత్ర్య పోరాట వీర కిశోరం భగత్ సింగ్ విగ్రహానికి పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి ఎస్‌ఎఫ్‌ఐ ఆలిండియా అధ్యక్షులు విపి.సాను, ఆలిండియా ఉపాధ్యక్షులు ఆదర్శ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాప తీర్మానాన్ని సిహెచ్.వినోద్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.

ఆకట్టుకున్న సభా ప్రాంగణం

అల్లూరి సీతారామరాజు నగర్‌లో ధీరజ్ సభ ప్రాంగణంలో మహాసభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాయకులు తెలిపారు. మహాసభ ప్రాంగణం వద్ద 1970 సంవత్సరం నుంచి 2021 వరకు ఎన్నికైన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శుల ఫోటో ఫ్రేమ్స్ ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం వద్ద సెల్ఫీ ఫ్రేమ్, ఐ లవ్ ఎస్‌ఎఫ్‌ఐ, ప్రధాన ద్వారం ఎదురుగా 'మా స్ఫూర్తి' అంటూ దేశ, అంతర్జాతీయ నాయకుల చిత్రపటాలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజానాట్యమండలి కళాకారులు విద్యార్థి ఉద్యమ గీతాలను ఆలపించారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్ ప్రవేశపెట్టిన సంతాప తీర్మానం అనంతరం నాయకుల సంతాపం

ఎన్నికల నిర్వహణపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

ఎన్నికల నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులు వారి విధులపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఎన్నికల ప్రక్రియకు సిద్ధం అవ్వాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్‌లో నోడల్ అధికారుల విధి విధానాలపై మున్సిపల్ కమిషనర్ దినేష్ కుమార్‌తో కలిసి ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024లో సార్వత్రిక ఎన్నికల కోసం నియమించిన నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధుల, తదితర అంశాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి వుండాలన్నారు. ఇందుకు సంబంధించిన టీమ్ అవగాహన కల్పించి సిద్ధం చేయాలన్నారు. హెచ్ఆర్ నోడల్ ఆఫీసర్‌గా జిల్లా ట్రెజరీ అధికారిని, శిక్షణ నిర్వహణకు నోడల్ అధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, డిఇఒను, మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్‌గా డిడిఒను, రవాణా నిర్వహణ నోడల్ అధికారులుగా ఆర్‌టిఒ, ఆర్‌టిసి అధికారులు, కంప్యూటరైజేషన్, సైబర్, ఐటి భద్రత నోడల్ అధికారిగా జిల్లా హౌసింగ్ అధికారి, జిల్లా సహకార అధికారి ఇలా పలువురు పలు విధుల్లో ఉంటారని తెలిపారు. వీరంతా వారికి కేటాయించిన అంశాలకు సంబంధించి విధి విదానాలను ప్రణాళికతో వారి గ్రూపు సభ్యులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కె.దినేష్ కుమార్, కొవ్వూరు సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్, డిఆర్ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, ఇఆర్ఒలు, ఎఇఆర్ఒలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్మికుల రెండో రోజు సమ్మె శిబిరంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రి వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. రూ.26 వేల జీతం ఇస్తామని చెప్పారు, కానీ చేయలేదని, మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని చేయలేదని, ఇంజినీరింగ్ కార్మికులందరికీ జిఒ నెంబర్ 7 ప్రకారం వేతనాలు ఇస్తామని ప్రకటించి, ఇవ్వలేదని చెప్పారు. స్థానికంగా మున్సిపల్ కార్మికుల ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. పరిష్కారం చేయకపోతే తప్పని పరిస్థితిలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమని తెలిపారు. ఇప్పుడైనా మున్సిపల్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ల బృందం సురపనేని చిన్ని, బొండాడ సత్యనారాయణ, మురుకొండ రమాదేవి, పాలూరి నీలిమ, కండెల్లి రామారావు, కిలాని వీర వెంకటలక్ష్మి, బిజెపి కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ సమ్మెకు మద్దతు తెలిపారు. కౌన్సిల్లో కార్మికుల సమస్యలు ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజన్న అప్పారావు, మాండ్రు సుధీర్, మీసాల కిషోర్, మీసాల ప్రేమ్, వడ్డాది శ్యామ్, పూజారి వాసు, కారంకి ప్రసాద్, భూపతి రవీంద్ర, మీసాల జ్యోతి, కల్యాణ్ రాజేష్, ఎం.శకుంతల పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల ఇళ్ల ముట్టడి

అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం జిల్లావ్యాప్తంగా ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడించారు. ఎంఎల్‌ఎలు, ఎంపీలు, మంత్రుల ఇళ్లను ముట్టడించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం ఉదయం 9 గంటలకు ఎంపీ మార్గాని భరత్‌రామ్ క్యాంప్ ఆఫీస్‌ను అంగన్వాడీలు ముట్టడించారు. తమ సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినదించారు. 2.30 గంటలకు ఎంపీ భరత్ రామ్ అంగన్‌వాడీల వద్దకు వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. వారి సమస్యలపై సిఎంతో మాట్లాడతానని, సమ్మె విరమించి విధుల్లో చేరాలని కోరారు. సమస్యలు పరిష్కరించాకే సమ్మె విరామిస్తామని అంగన్‌వాడీ నాయకులు ఎంపీకి చెప్పారు. అనంతరం యూనియన్ జిల్లా కార్యదర్శి కె.బేబిరాణి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందన్నారు. ఎన్ని రోజులైనా అంగన్‌వాడీలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎస్.మూర్తి, జిల్లా కోశాధికారి కెఎస్‌వి.రామచంద్రరావు మాట్లాడారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నపూర్ణ, మార్త, శారద, సునీత, సుబ్బలక్ష్మి, సుజాత, రామలక్ష్మి పాల్గొన్నారు.

దేవరపల్లి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.భగత్ ఆధ్వర్యాన ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. తొలుత స్థానిక బస్‌స్టాండ్ నుంచి క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ మాట తప్పి, మడమ తిప్పిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కే దక్కుతుందన్నారు. మండుటెండను లెక్కచేయక అంగన్వాడీలు తమ నిరసనను కొనసాగించారు. అనంతరం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు, కె.రత్నాజీ, ఎపి రైతు సంఘం నాయకులు పిన్నమని సత్యనారాయణ, యూనియన్ నాయకులు టిపి.లక్ష్మి, ఎ.పద్మకామేశ్వరి, కె.గంగభవాని, కె.కుమారి, పి.తులసి, ఎస్.రామలక్ష్మి, కె.భవాని, కె.విమల, ఐ.రామలక్ష్మి, చంద్రకాంత తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో..

కొవ్వూరు రూరల్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యంబ, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర బాబు ఆధ్వర్యాన ఉదయం నుంచి సాయంత్రం వరకు మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద నడిరోడ్డుపై నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు. క్యాంపు కార్యాలయం వద్ద రోడ్డుమీద తెచ్చుకున్న భోజనాలు చేసి బైఠాయించారు. కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్‌విఎల్.పుష్పావతి బి.పద్మాజ ఎ.నరసమాంబ, వి.శ్రీదేవి ఎన్.శాంత కుమారి, డి.అమరావతి ఎంజిఎం.మహాలక్ష్మి, బి.అనంతలక్ష్మి, పి.భాస్కరు, జి.సుజాత, ఆర్.జ్యోతి, డి.దయామణి, ఎస్.ఉమ, పి.విజయ కుమారి కె.లక్ష్మి, బి.మహాలక్ష్మి, డి.శ్రీదేవి పాల్గొన్నారు. ఐఎఫ్‌టియు నాయకులు పి.నాగేశ్వరరావు, సిహెచ్.రమేష్ సమ్మెకు మద్దతు తెలిపారు.

పెరవలిలో..

కొవ్వూరులో..

కార్టూ'నిజం'

బతికున్నోడెవ్వడూ ఓటేస్తాడని నమ్మకం లేదట.. అందుకని..!!

సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

8వ రోజుకు ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పాఠశాల, విద్యా శాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనే డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మె బుధవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదురుగా సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చేస్తున్న సమ్మెకు జనసేన పార్టీ నాయకులు అనుశ్రీ సత్యనారాయణ మద్దతు ప్రకటించారు. డిమాండ్లు సాధించే వరకు నిరవధిక సమ్మె విరమించేది లేదని నాయకులు ఎం.రఘునాథ్, డి.వంశీకష్ణంరాజు, పి.దుర్గాప్రసాద్,వెంకట్, పూసలరావు, రాంబాబు తదితరులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకట రత్నం, చంద్ర కుమార్, కరుణాకర్, రాజేశ్వరి, అరుణ, మహేశ్వరి మాట్లాడారు.

విద్యార్థులకు పట్టుదల, కృషి ఉండాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం



కార్యక్రమంలో మాట్లాడుతున్న తిరుమలరావు

విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలంటే నిరంతర కృషి, పట్టుదల ఉండాలని తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు పిలుపు ఇచ్చారు. తిరుమల క్యాంపస్‌లో బుధవారం నిర్వహించిన ఇన్‌స్పిరిట్-2023 ప్రోగ్రాంలో ఆయన మాట్లాడారు. జెఇఇ-2024కు దేశవ్యాప్తంగా 12.3 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈసారి 68 వేల మంది విద్యార్థులు అధికంగా ధరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఏటా ఎంతో కాంపిటీషన్ ఉంటే ఈ పరీక్షల్లో తిరుమల రాజమండ్రి, విశాఖపట్నం, భీమవరం క్యాంపస్‌ల నుంచి 657 మంది విద్యార్థులు సెలక్టయ్యారని తెలిపారు. వీరిలో 447 విద్యార్థులు ఈ రోజు రావడం ఎంతో సంతోషదాయకం అన్నారు. అనంతరం విద్యార్థులకు ఆయన షీల్డులను బహూకరించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ సతీష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అందుకోగలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరోజినీ దేవి, ప్రిన్సిపల్ శ్రీహరి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తిరుమల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం మారిస్తే ఉద్యమం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అభివద్ధి పేరుతో గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించేలా పనులు చేపడితే సహించేది లేదని ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీ సంక్షేమ సంఘం నాయకులు హెచ్చరించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సానబోయిన రామారావు, గౌరవాధ్యక్షుడు కెకె.సంజీవరావు, వైస్ చైర్మన్ ఎల్‌వి.ప్రసాద్ నక్కా వెంకటరత్నం, కోన లాజర్ మాట్లాడారు. దళిత సంఘాలు ప్రజాసంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత అంబేద్కర్ విగ్రహం వద్ద మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. 30 ఏళ్ల క్రితం ఎస్‌సి ఉద్యోగుల సంఘం నాయకులు తమ జీతాల నుంచి డబ్బు ఖర్చు పెట్టి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు ఎల్‌వి.ప్రసాద్ చెప్పారు. ఇప్పుడు అభివృద్ధి పేరుతో విగ్రహాన్ని మార్చినా, ప్రజలు నివాళులర్పించడానికి అవకాశం లేకుండా చేసినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. అక్కడ పాత పార్లమెంటు భవనం నమూనాలో నిర్మాణం చేసి అంబేద్కర్ విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. అలా చేస్తే అంబేద్కర్ జయంతి, వర్ధంతి, ఇతర సందర్భాల్లో క్రేన్‌తో పూల మాలలు వేయాలా అని నిలదీశారు. సున్నితమైన ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారులు ముందుకు రావాలని, అక్కడ ఏం చేస్తున్నారో తమకు వివరించి అప్పుడు అభివద్ధి పనులు చేపట్టాలని సూచించారు. అవగాహన లేని నాయకులు, అధికారులు రాజమహేంద్ర వరంలో ఉండడం వల్ల ఇలాంటి సమస్యలు ఏర్పడుతున్నాయని విమర్శించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థుల హాస్టల్స్ ఉన్న ప్రాంతంలో ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేయడం, ఇప్పుడు ఎవరి అభిప్రాయాలు, సూచనలూ తీసుకోకుండా అంబేద్కర్ విగ్రహం వద్ద మార్పులు చేయడం వంటి పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కదిలొచ్చిన విద్యార్థి

ఇట్స్... ఫోటో టైమ్.. ప్రాంగణం వద్ద ఫోటో ఫ్రేమ్‌లో బాలికలు

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర 24వ మహాసభ బుధవారం కాకినాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర నలుమూలల నుంచి నాయకులు కదిలొచ్చారు. మొదటి రోజు ఆద్యంతం ఉత్తేజ భరితంగా సాగింది. నాయకుల ప్రసంగాలు ఉద్యమ స్ఫూర్తిని నింపాయి. ప్రజానాట్యమండలి కళాకారులు ఉద్యమ గీతాలు ఆలోచింపజేశాయి. ఎస్‌ఎఫ్‌ఐ ఉద్యమంలో పనిచేసి మాజీ నాయకులు, ప్రస్తుత నాయకులతో ప్రాంగణం కళకళలాడింది.

మహాసభ వేదిక

విప్లవ స్తూపం వద్ద ఆలిండియా అధ్యక్షులు సాహూ విప్లవ జోహార్లు

సీనియర్ల మాటామంతీ...

గ్రూపు చర్చల్లో పాల్గొన్న తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధులు

సాహు సమాలోచన...

నేరాలు ఘోరాలు

72 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

యానాం నుంచి అక్రమంగా మద్యం తీసుకెళ్తున్న అయినవిల్లి లంకకు చెందిన దాకారపు రవిరాజు అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 60 మద్యం బాటిళ్లు స్వాధీన పరుచుకున్నారు. మొబైల్ ఫోను, సరుకు రవాణాకు వినియోగించిన స్కూటీ స్వాధీనం చేసుకుని అతనిని రిమాండ్‌కు తరలించారు. మరో కేసుకు సంబంధించి పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెంకు చెందిన గూడె వెంకటేష్ అనే వ్యక్తినీ అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 12 మద్యం సీసాలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశారు. తాళ్లరేవు సెబ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జెవి.భవాని, ఎంవివివి.కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పేకాడుతున్న ఆరుగురు అరెస్ట్

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కాపవరంలో పేకాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.2,430 నగుదు స్వాధీనం చేసుకున్నఉట్ట ఎస్‌ఐ ఎం.సూర్యభగవాన్ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం జెడి వరల్డ్ షాప్‌లో పనిచేస్తున్న కుడుపూడి హరీష్ (25) మానసిక వత్తిడితో బుధవారం ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయాడు. అతడు పని చేస్తున్న షాప్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబాన్ని సరిగ్గా చూసుకోలేక పోతున్నానని, మానసిక వత్తిడి తట్టుకోలేక పోతున్నానని రాసిన సూసైడ్ నోట్‌ను పోలీస్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.

సారాతో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి -దేవరపల్లి

ఎస్‌ఇబి స్టేషన్ దేవరపల్లి పరిధిలో తమ సిబ్బందితో బుధవారం నిర్వహించిన దాడుల్లో ఇద్దరిని అదుపులోనికి తీసుకుని రిమాండ్‌కు పంపినట్టు సిఐ డి.సుధ తెలిపారు ఈ దాడులల్లో నాటు సారా స్వాధీనం చేసుకుని దేవరపల్లి మండలం యర్నగూడెంకు చెందిన బొల్లం పవన్ పోసి, గోపాలపురం మండలం జగన్నాధపురానికి చెందిన ఒక మహిళను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్టు ఆమె తెలిపారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు.

అవార్డులు అందుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పెరవలి లయన్స్ క్లబ్‌కు అవార్డులు

ప్రజాశక్తి-పెరవలి

పెరవలి లయన్స్ క్లబ్‌కు ఉత్తమ సేవా అవార్డులు లభించాయి. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో మాంటిసోరి స్కూల్ ఆవరణలో క్లబ్ జోన్ చైర్మన్ ముచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో జోన్ సోషల్ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో పలు సేవలు అందిస్తున్న పెరవలి లయన్స్ క్లబ్ పిఎస్‌టి టీమ్‌కు ఉత్తమ సేవా అవార్డులు అందజేశారు. క్లబ్ వ్యవస్థాపకులు ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్ క్లబ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోలా సీతయ్య నాయుడు, ట్రెజరర్ అడపా బాలసుబ్రమణ్యం, సెక్రటరీ మేడిచర్ల భాస్కర శివకుమార్, సభ్యులు మాదిరెడ్డి బాబూజీరావు, సిరిగినీడి శేషగిరిరావు, కోటిపల్లి మురళీకృష్ణ, పి.హరేరామ ప్రసాద్, పి.కేశవమూర్తి పాల్గొన్నారు

వినతిపత్రం అందిస్తున్న లబ్ధిదారులు

ఇళ్ల పట్టాల కోసం మహిళల వినతి

ప్రజాశక్తి-చాగల్లు

ఊనగట్లలో ఇళ్ల పట్టాలు ఇప్పించాలని పలువురు లబ్ధిదారులు రెవెన్యూ అధికారుకు బుధవారం వినతిపత్రం అందించారు. గ్రామంలోని జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇప్పించవలసిందిగా డిప్యూటీ తహశీల్దారు నిరంజన్ కుమార్‌కు మిద్దె కమల ఆధ్వర్యాన మహిళలు కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లిన శివ నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న టిడిపి, జనసేన నాయకులు

రెండు కుటుంబాలకు సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

రెండు కుటుంబాలకు టిడిపి, జనసేన పార్టీ నాయకులు బుధవారం రూ.10 ఆర్థిక సాయం అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దుద్దుకూరుకు చెందిన పోలిమాటి నరేష్ కుటుంబానికి, గుండెపోటుతో మరణించిన పత్తిపాటి సురేష్ కుటుంబానికి జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు సాయం అందించారు. కష్టకాలంలో వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సంభ బాల శ్రీనివాస్, సలాది వేణు మాధవి, పాపోలు ప్రదీప్, టిడిపి నాయకులు కంటపూడి సుబ్బారావు, ముళ్లపూడి దొరాజీ పాల్గొన్నారు.

యానాం వార్తలు

దరియాలతిప్పలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

ప్రజాశక్తి - యానాం

స్థానిక దరియాలతిప్ప గ్రామంలో వికసిత్ భారత సంకల్ప యాత్రలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచార వాహనంలో ప్రజలకు అర్థమయ్యే విధంగా పథకాలను ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వ 2024 సంవత్సరపు క్యాలెండర్‌ను ఆర్‌ఎఒ మునిస్వామి ఆవిష్కరించారు. అనంతరం అధికారులు మోడీ ప్రభుత్వ హామీ సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశం, ప్రభుత్వ ఆసుపత్రి డిడి టి రవిశంకర్, రేకాడి కృష్ణమూర్తి, ఖండవల్లి రామకృష్ణ, ఖాన్, రమణ, పోలిశెట్టి ఆదినారాయణ, తిరుకోటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య బీమాకు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

ప్రధానమంత్రి ఐదు లక్షల ఉచిత ఆరోగ్య బీమా పథకానికి సంబంధించి నియోజకవర్గ ప్రజలు పేర్లు నమోదు చేసుకోవాలని వైద్యశాఖ అధికారి టి.రవిశంకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. చాలామంది పేర్లు నమోదు చేసుకోలేదని, అలాంటివారి జాబితా ఆయా గ్రామాల ఆశా వర్కర్ల దగ్గర ఉందని తెలిపారు. జాబితాలో పేర్లు లేనివారు తక్షణమే తమ పేర్లను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మూడవ అంతస్తులో ఉన్న ఎన్‌ఆర్‌హెచ్‌ఎమ్ ఆఫీస్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వచ్చేటప్పుడు తమ వెంట రెడ్ రేషన్ కార్డు, ఆధార్ కార్డ్ తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డుకు సంబంధించి మొబైల్ ఫోన్‌లో healthid.ndhm. gov.in, abha.abdm. gov.in లింక్‌ల ద్వారా కార్డు పొందవచ్చని తెలిపారు. లేదా ఆశా వర్కర్లను సంప్రదించాలన్నారు.

ఓటర్ల నమోదు ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి - యానాం

పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పుదుచ్చేరి ఎన్నికల శాఖ డిప్యూటీ సిఇఒ ఎం.ఆదర్శ్ బుధవారం యానాంలో ఓటరుల నమోదు ప్రక్రియను ఆర్‌ఎఒ మునిస్వామితో కలిసి పరిశీలించారు. జనవరి 5న ఓటరు తుది జాబితా రానున్నందున దరఖాస్తుల వివరాలు ఏ మేరకు సక్రమంగా ఉన్నాయన్న అంశాన్ని సెక్టార్ అధికారులు, బిఎల్‌ఒలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

విద్యార్థి మణికంఠకు అధ్యాపకుల అభినందన

ప్రజాశక్తి-మండపేట

అంతర్జాతీయ మానవతా సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా, 108 సూర్యనమస్కారాల కేటగిరీలో పి.లిఖిత సాయి మణికంఠ ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా రాయవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డివివి.నాగేశ్వరరావు రెడ్డి బుధవారం కళాశాల్లో ఏర్పాటు చేసిన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి ఇటువంటి కార్యక్రమాలలో విజేతగా నిలుస్తుండటం కళాశాలకు మంచి పేరు తీసుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యార్థి తల్లి దండ్రులు, తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణలోని భూమి స్వాధీనం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కుడుపూరు గ్రామంలో గల నీలకంటేశ్వర స్వామి దేవస్థానం పంట భూమిని ఆక్రమణంలో ఉన్నట్లు దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారు.. ఈ మేరకు దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కెఎన్‌విడివి.ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి 4 ఎకరాల 21 సెంట్లు భూమిని ఆక్రమణ దారుల నుంచి స్వాధీన పరచుకున్నారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎన్‌వి. సత్యనారాయణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

29న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో 33/11 కెవి. తాళ్ళరేవు సబ్ స్టేషన్ పరిధిలో మెయింటనెన్స్ వర్క్ చేయు నిమిత్తం ఈ నెల 29వ తేదీ శుక్రవారం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ శాఖ కాకినాడ ఇఇ జి.ప్రసాద్ తెలిపారు. తాళ్లరేవు, మల్లవరం, జార్జిపేట, గాడిమొగ, బైరవపాలెం, పోలేకుర్రు పంచాయతీల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు, కోరంగి, సీతారాంపురం, పెద్ద బొడ్డు వెంకటయపాలెం, చిన్న బొడ్డు వెంకటయపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. ఈ అసౌకర్యాన్ని గమనించి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

సర్పంచ్ కుటుంబానికి పంతం పరామర్శ

ప్రజాశక్తి - కరప

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కురాడ గ్రామ సర్పంచ్ వాసంశెట్టి వెంకటరమణ మృతి చెందారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న జనసేన పార్టీ నాయకుడు పంతం నానాజీ ఆయన కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎలుగుబంట్ల సూరిబాబు, మట్ట కృష్ణ, తారకం, టేకుముడి సాయిరాం, భోగిరెడ్డి కొండబాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ (కెఎస్‌సిసిఎల్) ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాని కలెక్టర్, కెఎస్‌సిసిఎల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు బుధవారం కలెక్టరేట్‌లో కెఎస్‌సిసిఎల్ 41వ డైరెక్టర్ల బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్, సిహెచ్.నాగనరసింహారావుతో కలిసి స్మార్ట్ సిటీ ప్రోజెక్ట్ పనులపై సమీక్షించారు. తొలుత గత నెల నెలలో జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు.

పెరవలిలో గడప గడపకూ..

ప్రజాశక్తి-పెరవలి

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

పెరవలిలో బుధవారం ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అధికారుల సమక్షంలో ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. గడపగడపకూ తిరుగుతూ గ్రామస్తులతో మాట్లాడారు. రైతు భరోసా, పింఛన్, ఆసరా, చేయూత, అమ్మ ఒడి పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వానికీ, వైసిపి ప్రభుత్వానికి తేడా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగోలు సీతమ్మ, ఉప సర్పంచ్ కుక్కల సాయి బాబా, ఎంపిపి కె.సీతారామ్‌ప్రసాద్, జెడ్‌పిటిసి కొమ్మిశెట్టి రామాంజని, వైసిపి మండల అధ్యక్షుడు వీరమల్లు సత్యనారాయణ, స్టేట్ డైరెక్టర్ దొడ్డిగర్ల స్వాతి బాలకృష్ణ, జెఎస్‌వి కన్వీనర్ రామడుగుల సూర్యనారాయణ, నాయకులు గంగోలు జోసెఫ్, పంపన అంజిబాబు, కౌరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

చాగల్లులో అన్నదానం

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మెయిన్ బజార్‌లో ఉన్న పెద్ద రామాలయం వద్ద ముక్కోటి ఏకాదశి ముగింపు సందర్భముగా బుధవారం శెట్టిబలిజ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో చాగల్లు, నేలటూరు చుట్టుపక్క గ్రామాల నుంచి జనం పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముప్పిడి వెంకటేశ్వరరావు, నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, కేతా సాహెబ్, ఆళ్ల హరిబాబు, వేంద్ర శ్రీనివాస్, దొంగ రామకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి స్మార్ట్ హెల్మెట్ ప్రాజెక్ట్

ప్రజాశక్తి - కాజులూరు

రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌కు స్మార్ట్ హెల్మెట్ ప్రాజెక్టు ఎంపికైందని స్థానిక జడ్‌పి పాఠశాల హెచ్‌ఎం పంపన కృష్ణమూర్తి తెలిపారు. స్థానికంగా బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. కాకినాడలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో తమ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి తోట భద్రాచలం రూపొందించిన స్మార్ట్ హెల్మెట్ ప్రాజెక్ట్ రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక అయిందన్నారు. జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఈ ప్రాజెక్ట్‌కు మొదటి బహుమతి లభించిందని తెలిపారు. అటల్ టింకరింగ్ లాబ్ ద్వారా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చింతా నారాయణమూర్తి గైడెన్స్‌లో స్మార్ట్ హెల్మెట్ అనే ప్రాజెక్టు రూపొందించారని తెలిపారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరిస్తేనే బైక్ స్టార్ట్ అయ్యే అవకాశం ఉండడంతో ప్రతి ఒక్కరికీ హెల్మెట్ ధరించడం అలవాటు అవుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మండల, జిల్లా స్థాయిలోనూ ప్రథమ స్థానం సాధించిందని చెప్పారు. ఉత్తమ ప్రతిభను చూపిన విద్యార్థి తోట భద్రాచలంను జడ్‌పిటిసి వనుం సుబ్బారావు, ఎంపిపి మాతా భారతీ మురళీ, గ్రామ ఉప సర్పంచ్ దండంగి చిన్నారావు, పిఎంసి ఛైర్మన్ రాధాకృష్ణ, అన్యం రామం అభినందించారు.

వెంకన్న హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-పెరవలి

అన్నవరప్పాడులో వేంకటేశ్వర స్వామి ఆలయం హుండీలను బుధవారం లెక్కించారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేలివెన్ను గ్రూప్ దేవాలయాల ఇఒ పివి.సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో హుండీలు లెక్కించారు. 28 రోజులకు గాను రూ.3,71,746 ఆదాయం లభించింది. గత నెల కంటే సుమారు రూ.80 వేల ఆదాయం అదనంగా వచ్చినట్టు ఇఒ సుబ్రహ్మణ్యం తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ఎం.రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఉన్నత విద్యా ప్రమాణాలు సాధించాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

విద్యార్థులు సాంకేతికతను వినియోగించుకుని ఉన్నత విద్యా ప్రమాణాలను సాధించాలని మునిసిపల్ ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అన్నారు. స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు టాబ్స్‌ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న టాబ్స్‌ను సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దవు లూరి సుబ్బారావు, హెచ్‌ఎం.సాయి రామకృష్ణ పేరెంట్స్ కమిటీ సభ్యులు డి.రామాంజనేయులు, టీచర్లు ఎల్‌వి.కుమారి, కె.శ్రీనివాస్, సిహెచ్.భద్ర, జి.బేబీరాణి పాల్గొన్నారు.

జనవరి 3న సిఎం జగన్ రాక

ప్రజాశక్తి - కాకినాడ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జనవరి మూడో తేదీన జిల్లా కేంద్రం కాకినాడ రానున్నారని సిటి ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ పెన్షన్‌ను రూ.3 వేలకు పెంపుదల చేసే కార్యక్రమంతోపాటు, వివిధ అభివృద్ధి పనులను సిఎం ప్రారంభిస్తారన్నారు. బుధవారం ఆయన కమిషనర్ నాగ నరసింహారావుతో కలిసి రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ కళాక్షేత్రాన్ని, స్కేటింగ్ రింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా పింఛన్ సొమ్మును పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం ఉన్న రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంపుదల చేసే కార్యక్రమాన్ని కాకినాడలో ప్రారంభిస్తారన్నారు. అలాగే ముత్తా గోపాలకృష్ణ వారధి (కొండయ్య పాలెం ఫ్లైఓవర్), రూ.20 కోట్లతో నిర్మించిన రాగిరెడ్డి కళాక్షేత్రం, రూ.ఏడు కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన స్కేటింగ్ రింగ్‌ను సిఎం ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ ఎస్ఇ ఎం.వెంకటరావు, కన్స్ట్రక్షన్ మేనేజర్ కామేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజేశ్వరి రామకృష్ణన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-చాగల్లు

నివాళులర్పిస్తున్న ప్రముఖులు

జైపూర్ సుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ రాజేశ్వరి రామకృష్ణన్‌కు పలువురు ఘనంగా నివాళి అర్పించారు. రాజేశ్వరి రామకృష్ణన్ విద్యాలయంలో స్కూల్ చైర్మన్ ఆళ్ల శివకుమార్ అధ్యక్షతన బుధవారం సంతాప సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, కార్మికులు ఉద్యోగులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. రైతులు రాజేశ్వరి రామకృష్ణన్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఫ్యాక్టరీ ఎక్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఎడిఎల్ ప్రసాద్, ఎక్స్ చీఫ్ ఇంజనీర్ రాజు, ఫ్యాక్టరీ ఆక్యుపైర్ ఆళ్ల శివకుమార్, పుర ప్రముఖులు కేతా సాహెబ్, కరుటూరి సతీష్, నందిగం శ్రీను, పరిమి హరిచరణ్ కొటారు, చిన్నా, డాక్టర్ సాంబశివరావు, లింగాల శ్రీను, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పావని, వైసిపి నాయకులు గండ్రోతు సురేంద్ర, నిమ్మగడ్డ చిన్నరాములు, కోడూరు ప్రసాద్, సచ్చిదానందం, పరిమి సోమరాజు, నాదెళ్ల శ్రీరామ్, జాలం వెంకట్రావు, పొన్నగంటి సీతారామయ్య, గడ్డం సత్యనారాయణ, కూచిపూడి సత్యనారాయణ, అబ్బిన రమేష్, కెవిఎల్ఎన్ ఆచార్యులు పాల్గొన్నారు.

ఘనంగా మైక్రోఫియస్టా-2023 సైన్స్ ఫెస్టివల్

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో మైక్రోఫియస్టా-2023 సైన్స్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయ నిర్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ నిర్మల మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనా రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను, పోస్టర్ ప్రజెంటేషన్ తిలకించి అభినందించారు. మైక్రోఫియస్టా న్యూస్ లెటర్‌ను ఆవిష్కరించారు. డాక్టర్ సుగుణా రెడ్డి మైక్రోఫియస్టా ప్రాముఖ్యతను వివరించారు. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నూతన కోర్సులను ప్రవేశ పెడుతూ, విద్యార్థులు సాంకేతికంగా, పరిశోధన రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మైక్రో ఫియస్టా కార్యక్రమంలో పాల్గొ న్న వివిధ కళాశాలల విద్యార్థులను అభినందించారు. డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక జ్ఞానంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రయో గాత్మకంగా అభ్యసించినప్పుడే పరిపూర్ణం అవుతారని అన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, మైండ్ గేమ్స్ వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. మైక్రో బయాలజీ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే పథకాలు

ప్రజాశక్తి - ఆలమూరు

సిఎం జగన్ పాలనలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను వారి ఇళ్ల వద్దకే అందిస్తున్నారని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. చెముడులంకలో సుమారు రూ.1 కోట తో నిర్మించిన సిసి రోడ్లను, రూ.1కోట తో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ భవనాలను, రూ.10 లక్షలతో నిర్మించిన సిసి డ్రెయిన్‌లను సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, స్థానిక వైసిపి నాయకులతో కలిసి బుధవారం ఎంఎల్ఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ జగ్గిరెడ్డి మాట్లాడుతూ అమ్మఒడి, చేయూత, రైతు భరోసా, కాపు నేస్తం, ఆసరా లాంటి పథకాలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలలోకే నేరుగా డబ్బు జమచేశాన్నారు. అలాగే రూ.1 కోటితో వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్నామన్నారు.

CHANGE OF NAME

My old name is **KOTTAPALLI RAMAKRISHNA SRINIVAS**, **S/o.Surya Bhaskararao** my changed new name is **KOTTAPALLI RAMA KRISHNA SRINIVASU**

KOTTAPALLI RAMAKRISHNA SRINIVASU
D.No.4-122, Peravali Village & Mandal, E.G.Dist., A.P.

CHANGE OF NAME

I, **MANIVELTHI TATAJEE**, S/o. M.Atchiyya, R/o. D.No.1-85, Balaramapuram, Kakinada District, A.P., have changing my name from **MANELTHI TATAJEE** (Old Name) to **MANIVELTHI TATAJEE** (New Name). Henceforth I am being called as **MANIVELTHI TATAJEE**. This is for all purposes.

CHANGE OF NAME & D.o.B

I MEERZA RAZA HUSSAIN, S/o. ABBAS HUSSAIN Resident of D.No: 2-80, Muslim Veedhi ,Mamidikuduru(V), Mamidikuduru Mandal, Dr.B.R. Ambedkar Konaseema District, Andhra Pradesh, Pin-533247 have change my name and Date of Birth from existing name MIRZA JAFAR HUSSAIN, D.O.B: 10-12-1987 (old) to **MEERZA RAZA HUSSAIN**, D.O.B: **28-06-1992** (New) as per Affidavit 21/12/2023 executed in presence of Advocate-Notary Public, East Godavari District.

పేరు మార్పు ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి, కానూరు గ్రామానికి చెందిన మిద్దే శ్రీనివాసు, s/o. మిద్దే సత్యనారాయణ (లేటు) అను నా పేరు, నా భార్య పేరు, నా తండ్రి పేరు, నా పుట్టిన తేది, నా డోరు నెంబరు గతంలో పాస్‌పోర్టు నందు మిద్దాడే శ్రీను, మిద్దాడే ఆదిలక్ష్మి, మిద్దాడే సత్యనారాయణ, డోరు నెంబరు 4-119, పుట్టిన తేది 05-02-1979 గా నమోదైంది. నా అసలు పేరు మిద్దే శ్రీనివాసు, నా భార్య పేరు మిద్దే లక్ష్మి, నా తండ్రి పేరు మిద్దే సత్యనారాయణ (లేటు), నా పుట్టిన తేది 03-02-1980, డోరు నెంబరు 4-73 అని పత్రికాముఖంగా తెలియజేస్తున్నాను.

అడ్రస్:మిద్దే శ్రీనివాసు, s/o. మిద్దే సత్యనారాయణ, డోరు నెం. 4-73, కానూరు గ్రామం, పెరవలి మండలం, తూ.గో. జిల్లా

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT ELURU
M.V.O.P.No. 152/2023

Between :
Areti Suresh - Petitiner
And
Pasupuleti Dharmendra & others - Respondents

R1 - Pasupuleti Dharmendra, S/o. Nanaji, Aged 35 years, Driver of Tanker Lorry bearing No. AP31TB1949, R/o. H.No.1-11, Ambethkar Centre, Chitrada village, Pithapuram (M), Kakinada District-533450.

మీరు పై తెలిపిన MVOP 152/23 లో పై తెలిపిన 1వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, ఏలూరు వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీకు జనవరి, 4వ తేదీ 2024వ సం.రం. ఉదయం 10-30 ని॥లకు హాజరు కావలెను. లేని యెడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది : 04-01-2024
Sri. Yeleti Manoharam,
Advocate, ELURU, Cell No. 9849234161